ప్రత్యక్ష సాక్షి
తెలుగు దినపత్రిక
RNI No.APTEL/2011/38267
సంపుటి : 15 సంచిక : 299 గురువారం 18-06-2026
ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

విలేకరులు కావలెను
ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయుటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సంప్రదించండి : సెల్ : 99892 88546

# అంగరంగ వైభవంగా భద్రకాళీ అమ్మవారి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం..

## ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నాయిని దంపతులు, విష్ణువర్ధన్ రెడ్డి హాజరు..





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

హనుమకొండలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రకాళీ అమ్మవారి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి దంపతులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

అలాగే వారి అల్లుడు విష్ణువర్ధన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు భద్రకాళీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య వారికి పూర్ణకుంభ స్వాగతం పలికి ఆశీర్వచనాలు అంద జేశారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. ప్రత్యేకంగా అలంకరించిన ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరిం చుకోగా, భక్తులు భారీ సంఖ్య లో హాజరై అమ్మవారి ఆశీస్సు లు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# పేద ప్రజల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి.. సంక్షేమ పథకాలే నిదర్శనం..

## మాజీ ఉప ముఖ్య మంత్రి స్టేషన్ గణపురం ఎమ్మెల్యే కడియం

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలోని ప్రతీ గ్రామాన్ని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయాలనే ఏకైక లక్ష్యంతో ముందుకు వెళ్తున్నా నని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహర తెలిపారు. స్టేషన్ ఘనపూర్ మండలం రంగరాయగూడెం, ఇప్పగూడెం గ్రామాలలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా రంగరా యగూడెం గ్రామంలో 33.48 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లు, మహిళా భవనం, ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన, ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభో త్సవంతో పాటు 8మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణి చేశారు. అలాగే ఇప్పగూడెం గ్రామంలో కోటి 10లక్షలతో నిర్మించిన సిసి రోడ్ల ప్రారంభో త్సవం, కోటి 23లక్షల కుడా నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన, ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభో త్సవంతో పాటు 40మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణి చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనటువంటి ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేద ప్రజల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్త శు ద్ధిని చాటుకుంటుందని తెలిపారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను చుస్తే చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. నియోజకవర్గం లో గత 15 ఏళ్ళు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి ఎం ఓరంగబెట్టారో మీ అందరికీ తెలుసని అన్నారు. పని చేయని వారు, పైసకు కోరగాని వారే ఎక్కువగా మాట్లాడుతారని విమర్శించారు. తాగి,తిని తిరిగే వారు ఎవరో...నిజాయితీగా పని చేసే వారు ఎవరో ప్రజలు గమనించాలని కోరారు. రాజకీ యాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి మీరందరు సహక రిస్తే ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపించే బాధ్యత నాదని వెల్లడించారు. కడియం శ్రీహరి అంటేనే అభివృద్ధి అని చెప్పుకునే విధంగా చేసి చూపెడుతానని స్పష్టం చేశారు.

రంగరాయగూడెం గ్రామాన్ని ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఇప్పటికే గ్రామంలో కోటి 50లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. గ్రామ పంచాయ తీ భవనానికి 20లక్షలు, రంగరాయగూడెం నుండి కాషాగూడెం వరకు రోడ్డు నిర్మాణానికి అతి త్వరలోనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో సైతం అధిక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. మొదటి విడతలో 19 ఇందిర మ్మ ఇండ్లుమంజూరు చేశానని, ప్రస్తుతం మరో 8మందికి మంజూరు పత్రాలు పంపిణి చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పగూడెం గ్రామం రాజకీయ చైతన్యం కలిగిన గ్రామం అని తెలిపారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నాం..

## ప్రతి ఊరికి ఇందిరమ్మ ఇళ్లు..

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..




కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల స్వంతింటి కల నెరవేర్చుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. కొండాపూర్ గ్రామానికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో 9 ఇళ్ల పూర్తి కాగా బుధవారం గృహ ప్రవేశాలు నిర్వహించారు. గృహప్రవేశ వేడుకలకు హాజరైన మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఏనాడు పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో రాష్ట్రంలోని పేద ప్రజల సొంతింటి కలను నిజం చేస్తూ ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణం చేయలేదని మంత్రి అన్నారు. ధర్మపురి నియోజకవర్గాన్ని నియంతల ఏలిన కొప్పుల ఈశ్వర్ ఏనాడైనా ఒక గ్రామంలో ప్రభుత్వం తరఫున నిర్మించిన గృహప్రవేశంలో పాల్గొన్నారా అని ప్రశ్నించారు. పేదల కోసం నిర్మిస్తున్న ఇళ్లపై సైతం బీఆర్ఎస్ నాయకులు విషం కక్కుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధిగా గృహప్రవేశ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ప్రభుత్వం నేరుగా వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుందని మంత్రి తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రానున్న రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.

# రేణికుంట జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన అసిస్టెంట్ కలెక్టర్ పి. హరిప్రసాద్



(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్)

తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలోని జడ్.పి. హెచ్.ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కరీంనగర్ అసిస్టెంట్ కలెక్టర్ పి. హరిప్రసాద్, ఐఏఎస్ (U/T) ఆకస్మికంగా సందర్శించి పాఠశాల నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలు విధానం, ఆహార నాణ్యత, వంటశాల పరిశుభ్రత, ఆహార నిల్వ గది (స్టోర్ రూమ్) నిర్వహణ, తాగునీటి సౌకర్యాలు, విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, తరగతి గదుల పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడిన అసిస్టెంట్ కలెక్టర్ భోజనం నాణ్యత, పాఠశాలలో అందుతున్న సదుపాయాలపై వివరాలు తెలుసుకుని వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల యాజమాన్యం పరిశుభ్రత, క్రమశిక్షణ, విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే మిడ్ డే మీల్స్ నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, విద్యార్థులకు పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, రేణికుంట సర్పంచ్ ఎలుక అంజనేయులు, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి వార్డు సభ్యులు బోయిని శంకరయ్య కనపర్తి చంద్రశేఖర్, మరియు తమ్మన్నవేణి శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, ఉ పాధ్యాయులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వృద్ధుల ఆత్మహత్యలపై విచారణ చేపట్టాలి

## సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్

కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల




రాష్ట్రములో వృద్ధులు ఎక్కడ ఆత్మహత్యలకు పాల్పడినా వారి మృతి పట్ల విచారణ జరిపించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ప్రభుత్వంను కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలో వయోధికుల వేధింపుల నివారణ పక్షోత్సవాల సందర్భంగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కౌన్సిలింగ్ కేంద్రంలో వృద్ధుల ఆత్మ హత్యలు, పిల్లల వేధింపులు -అభద్రత నివారణ అంశాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. కొడుకులు, కూతుర్లు పోషించక పోవడం, ఆస్తులు బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం, ఇంట్లోంచి వెళ్ళ గొట్టడం,కొడుకుల,కోడళ్ళు వేధింపులకు, హింసలకు గురి చేస్తే తమను ఆశ్రయించాలని సూచించారు. వేధింపుల సంఘటలు జరిగినప్పుడు తమను ఆశ్రయిస్తున్న వృద్ధుల పిల్లలకు కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. వారు వినని పక్షంలో ఆర్డీవో లకు, కలెక్టర్ కు ఫిర్యాదులు చేసి కేసులు నమోదు చేయిస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.హన్మంత్ రెడ్డి, కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు, ఎం డి. యాకూబ్, పబ్బా శివనందం, వొజ్జల బుచ్చి రెడ్డి, వివిధ యువజన, మహిళా సంఘాల జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి డివిజన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తమ శాఖల్లో అవినీతిని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం

## మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు

(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్)



మాజీ మంత్రి హరీష్ రావు తమ శాఖల్లో అవినీతి జరిగినట్లు నిరూపిస్తే తాము రాజీనామా చేసేందుకు సిద్ధమని మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు సవాల్ విసిరారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ శివారులోని బస్టాండ్ నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు బస్సులో ప్రయాణించిన ఇద్దరు మంత్రులు ప్రయాణికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రయాణికులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రులకు వివరించగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద వారిద్దరూ మీడియాతో మాట్లాడుతూ మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం ఎలా ఉంది అనే విషయమై పరిశీలించామని, ఈ సందర్భంగా ఉచిత బస్సు ప్రయాణం పై మహిళలు సంతోషం వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు.

పథకం ప్రారంభించిన తొలి రోజుల్లో ప్రతిపక్షాలు ఆటో డ్రైవర్లను ప్రభుత్వం పైకి ఉసిగొల్పాయని అన్నారు. అయితే ఆటో కార్మికుల సంక్షేమానికి కూడా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇటీవల నీట్ పరీక్ష రద్దు కావడం, మళ్లీ ఆ పరీక్ష నిర్వహిస్తుండడంతో పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఆ రోజు బస్సుల్లో ప్రయాణిస్తున్నప్పుడు తమ హాల్ టికెట్ చూపిస్తే ఉ చితంగా రవాణా సదుపాయం కల్పించేందుకు సీఎం సానుకూలంగా ఉన్నారని తెలిపారు. ఎస్సీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు 1142 కోట్లతో సెంట్రల్ ప్రొక్యూర్మెంట్ జరిగితే హరీష్ రావు మాత్రం రెండు వేల కోట్ల స్కామ్ జరిగినట్లు ఆరోపించడం విడ్డూరంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన విధంగానే తమ ప్రభుత్వంలో కూడా అవినీతి జరుగుతుందనే ఊహలో హరీష్ రావు ఉన్నారని అన్నారు. ఎస్సీ, బీసీ మైనారిటీ మంత్రుల మైనందునే హరీష్ రావు దొర తమపై తన అహంకారాన్ని చూపిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదగోని లక్ష్మీనారాయణ గౌడ్, కొత్త తిరుపతి రెడ్డి, దావు సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

2లో

# గండవరం జీవితం నాటక రంగానికి అంకితం

# గండవరం జీవితం నాటక రంగానికి అంకితం

## జూన్ 18.. గండవరం సుబ్బరామిరెడ్డి వర్ధంతి



గండవరం సుబ్బరామిరెడ్డి (1937 – జూన్ 18, 2017) ప్రముఖ నాటక రచయిత, నటులు, దర్శకులు, నిర్వహకులు, విమర్శకులు. ఆయన 1937 సంవత్సరంలో జానకమ్మ, బలరామిరెడ్డి దంపతులకు నెల్లూరు జిల్లా లోని గూడూరులో జన్మించారు. ఉన్నత పాఠశాల చదువు గూడూరులో పూర్తిచేసి, నెల్లూరు లోని వి.ఆర్.కాలేజీలో బి.ఏ పట్టభద్రులయ్యారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సహాయ కార్యదర్శిగా పనిచేసి, 1995లో పదవీ విరమణ చేశారు. 1952నుండే రంగస్థలంతో అనుబంధం ఉంది. విద్యార్థిగా ఉన్నప్పుడే మమత అనే నాటిక రాసి స్కూలు వార్షికోత్సవాలలో ప్రదర్శింప చేసారు. నెల్లూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి నాటక పోటీల్లో ఏది మార్గం అనే నాటిక రాసి ప్రదర్శింపచేసి, ఉత్తమ నిర్వహణ బహుమతి పొందారు. నాటక రచన, పాత్ర పోషణ, విమర్శ, పరిశోధన వీరి ప్రత్యేకతలు.

మన ఊరు, శిఖరం కూలింది, వెంటాడే నీడలు అనే రంగస్థల నాటికలు, నీరు పల్లమెరుగు, చీమలు పెట్టిన పుట్టలు, నయనతార అనే రేడియో నాటకాలు రాశారు. వెలుగుఅపూలు అనే కార్యక్రమానికి 105 ఎపిసోడ్ల స్క్రిప్ట్ రాశారు. నాటకరంగం పై సుమారు 300 వ్యాసాలు వివిధ పత్రికలకు రాశారు. తెలుగు నాటకరంగం పైన, అటు పాశ్చాత్య నాటకరంగం పైన పరిశోధన చేసి ఆధునిక తెలుగు నాటకం అనే పుస్తకంగా 1860నుంచి 1985 వరకు వచ్చిన మార్పులు రాశారు. గ్లింప్సెస్ ఆఫ్ తెలుగు డ్రామా అనే పేరుతో ఇంగ్లీషులో తెలుగు నాటక రచయితల రచనలపైన గ్రంథం రచించారు. మూడు ప్రసిద్ధ నాటకాలు అయిన వరవిక్రయం, నిజం, గయోపాఖ్యానం పైన విమర్శనాత్మక గ్రంథాలు రాశారు.

ఆంధ్రదేశంలోని తెలంగాణ, ఆంధ్రా రాయలసీమ జిల్లాలలోనే కాక రాష్ట్రేతర పరిషత్తుల్లో కూడా నిర్వహించిన ఎన్నో నాటక పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. అనేక ప్రతిష్ఠాత్మక పరిషత్ నాటకాలకు 77సార్లు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. అమెరికాలోని తెలుగు సంస్థ ఆటావారు 1998లో నిర్వహించిన ప్రపంచ నాటక రచన పోటీలకు కూడా న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. సుమారు మూడుసార్లు అమెరికాలో పర్యటించి అక్కడి రంగస్థల విశేషాలను గమనించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురించిన గ్రంథానికి సంగ్రహ సంపాదకులుగా వ్యవహరించి నాటక విజ్ఞాన సర్వస్వం అనే గ్రంథాన్నినాటి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ చేతుల మీదుగా ఆవిష్కరింప చేశారు. ఉత్తమ సాహితీ విమర్శకునిగా ఆరాధనా జవ్వాది ట్రస్ట్, లలిత కళాసమితి వారి ఉగాది పురస్కారం, విశేష నాటక రంగ కృషివలుడుగా నార్ల ఫౌండేషన్‌వారి పురస్కారం, అభినయ స్టేజ్ అవార్డ్ తంగిరాల కృష్ణప్రసాద్ స్మారక అవార్డులు పొందారు. జీవన సాఫల్య పురస్కారం (ప్రగతి కళామండలి, సత్తెనపల్లి–త్యాగరాయ గానసభ, హైదరాబాదు, 8 ఆగస్టు 2016 తదితర అవార్డులు అందు కున్నారు. గూడూరులోని సాంస్కృతిక సమ్మేళనం, కాళిదాసు కళానికేతన్ లకు వ్యవస్థాపక సభ్యులుగా ఉంటూ సుమారు 50 సంవత్సరాలపాటు రాష్ట్రస్థాయి నాటక పోటీలు, సంగీత పోటీలు నిర్వహించారు.

ఆయన 2017, జూన్ 18న హైదరాబాద్ లో మరణించారు

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్, 9440595494**

# గులాబీ గూటికి కాంగ్రెస్ నాయకులు..

## మొండ్రాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి షాక్..





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గం సంగెం మండ లం మొండ్రాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్లకొండ శ్రీనివాస్ (వాసు) పలువురు నాయకులు, కార్యకర్తలతో కలిసి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో హనుమకొండలోని క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాల నను పూర్తిగా పక్కనపెట్టి పర్సంటేజీల పాలనను కొనసాగిస్తోందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఆకాశాని కెత్తిన హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు వాటిని అమలు చేయడంలో చేతులెత్తేసిం దన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, నిరుద్యోగ భృతి, మహిళలకు ఇచ్చిన హామీలు అన్నీ కాగితాలకే పరిమితమ య్యాయని, ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు గ్రామాల్లో తిరిగే పరిస్థితి కూడా లేదన్నారు. రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి, అభివృద్ధిని పూర్తిగా నిలిపివేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు.

ప్రజల సమస్యలను పరిష్క రించడంలో విఫలమైన కాంగ్రెస్ నాయకులు కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమిత మయ్యారని, గ్రామాల్లో తాగునీరు, సాగునీరు, ఉపాధి, సంక్షేమ పథకాల అమలుపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిపో వడం వారి వైఫల్యాలకు నిదర్శనమని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో, బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, రైతు సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనను ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో విసిగిపోయిన నాయకులు, కార్యకర్తలు తిరిగి గులాబీ గూటికి చేరుతున్నారని తెలిపారు. పరకాల నియోజక వర్గంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్‌లో చేరికలు మరింత పెరుగు తాయని, రాబోయే రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని చల్లా ధర్మారెడ్డి అన్నారు. పార్టీలో చేరిన వారిలో మడత శ్రీనివాస్, మడత శ్రీనివాస్, దామెరుప్పుల విశ్వనాథం, పరి కి ఎషోబ్, బొల్ల రాజు, గుర్రం సుమన్ తదితరు లు చేరారు.

# శ్రమనే నమ్ముకున్న మహోన్నత వ్యక్తి

## మండల రాములు అదనపు కలెక్టర్ వై.వి. గణేష్..

ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట



వరంగల్ జిల్లా రంగశాయిపేట కురుమవాడలో బుధవారం రోజున దివంగత మండల రాములు మూడవ రోజు బుధవారం కుటుంబ సభ్యులు స్థానిక ప్రజలు సంతాప సభను నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వై.వి. గణేష్ హాజరై నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల రాములు గొప్ప కష్టజీవి, అంకితభావం కలిగిన వ్యక్తి అని కొనియాడారు. జీవి తాంతం ఎవరి మీదా ఆధార పడకుండా తన కష్టాన్ని మాత్రమే నమ్ముకొని జీవించా రని తెలిపారు. ఆయన అజం జాహీ మిల్స్‌లో కార్మికుడిగా 1991 వరకు సేవలందించి కుటుంబాన్ని ఆదర్శవంతంగా పోషించారని పేర్కొన్నారు.

నేటి సమాజానికి మండల రాములు జీవితం స్ఫూర్తి దాయకమని, యువత ఆయన క్రమశిక్షణ, నిజా యితీ, శ్రమను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా కళ్ళు లేని వారికి వెలుగు నింపవచ్చని, అలాగే వైద్య పరిశోధనల అభివృద్ధి కోసం మృతదేహ దానం చేయడం కూడా గొప్ప మానవతా సేవ అని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సంతాప సభలో మండల పరశురాములు, నరసింహ రాములు, కొల్లూరి యోగా నంద్, డాక్టర్ సాంబమూర్తి, మండల సీతారాములు, హరీష్, గుండు బాబురావు, కేడల ప్రసాద్, పరికిపండ్ల వేణు, కారేటి శంకర్ రావు యాదవ్, వాకుళాభరణం శ్రీనివాస్, శ్రవణ్ కుమార్, కుమ్మరి కృష్ణమూర్తి, బతిని రవికుమార్, బాలకృష్ణ తదితరులు పాల్గొని దివంగత మండల రాములు కి ఘన నివాళులర్పించారు.

# జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు : కలెక్టర్



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాప్ రిపోర్టర్ జగిత్యాల

ఎరువుల గోదాంలు మరియు విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ.. జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామం లోని పీఏసీఎస్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఎరువుల విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యూరియా అప్ ద్వారా విక్రయాల ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ రైతులకు కావలిసిన యూరియా నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. అప్ ద్వారా యూరియా బుక్ చేసుకుని కొనుగోలు చేయాలని సూచించారు.

సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన గోదాముల నిర్మాణానికి సంబంధించి పనులు తక్షణమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ ను ఆదేశించారు. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూరు గ్రామంలో గోదాముల నిర్మాణానికి సంబంధించి ప్రదిపాదిత స్థలాన్ని పరిశీలించారు. జిల్లాలో పెరుగుతున్న పంటల దిగుబడికి అనుగుణంగా గోదాముల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాబార్డ్ సహకారంతో సహకార శాఖ ఆధ్వర్యంలో ప్రతిపాదిత గోదాముల నిర్మాణం తో జాబితాపూరు ప్రాంతం జిల్లాలో ధాన్యం నిల్వ కేంద్రం గా మారుతుందని అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గోదాముల నిర్మాణాన్ని పరిశీలించారు. అదేవిధంగా అంతర్గాం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో జిల్లా సహకార అధికారి చెరుకు మనోజ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్, ఏ డి ఏ నాయక్, రూరల్ తాశీల్దార్ హకీం మరియు తదితరులు ఉన్నారు.

# కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

## చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి





ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం దామెర మండలంలోని రామకృష్ణా పురం, ధర్మారం, పులిగిల్ల గ్రామాల్లో పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ కేంద్రాల్లో మహిళలకు కల్పిస్తున్న సౌకర్యాలు, శిక్షణా విధానాలను పరిశీలించి నిర్వాహకులతో మాట్లాడారు.

అనంతరం శిక్షణ పొందుతున్న మహిళలతో ముచ్చటించి, కేంద్రాల్లో అందుతున్న శిక్షణపై వారి అభిప్రాయాలు, అనుభ వాలను అడిగి తెలుసుకు న్నారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ఎంతో ఉ పయోగపడతాయని ఈ సందర్భంగా వారు పేర్కొ న్నారు. పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలు గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.

కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో పరకాల నియోజక వర్గ మహిళలకే మొదటి ప్రాధాన్యత కల్పించడం కోసమే మా ప్రయత్నం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల సమతుల్య వినియోగంపై విస్తృత ప్రచారం..




యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలోని హెగ్డోలి గ్రామంలో బుధవారం రోజున ఏ ఈ ఓ శంకర్ ఆధ్వర్యంలో కేత్ బచావో అభినయ్ ఎరువుల సమతుల్య వినియోగంపై విస్తృత ప్రచారం అనే కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా దేశ వ్యాప్తంగా ఉన్న కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా నిర్వహిస్తున్నారు.. ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలు రైతులకు ఎరువుల సమతుల్య వినియోగంపై అవగాహన కల్పిస్తూ ముఖ్యంగా యూరియా వినియోగాన్ని అవసరానికి మించి వేయకుండా పరిమితం చేయాలి అధికంగా యూరియా వాడటం వల్ల నీళ్లలోని సహజ పోషకాలను దెబ్బతిని పంటల దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు కాబట్టి సమతుల్య ఎరువుల వినియోగం ద్వారా సాగు ఖర్చులను తగ్గించడంతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు రసాయన ఎరువులు కీటక నాశకాలు అధికంగా ఉపయోగించకుండా పచ్చి రొట్టె ఎరువులు పశువుల ఎరువులు మరియు ప్రకృతి ఆధారిత పద్ధతులకు పంటలకు సాగు చేయడం ద్వారా నేల ఆరోగ్యం కాపాడబడుతుందనీ పర్యావరణం సంరక్షించబడుతుంది అలాగే మనకు ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో డా ఎం బాలకృష్ణ ప్రధాన శాస్త్రవేత, డా నవనీత్ కుమార్, డా కె ఇందుదర్ రెడీ , శాస్త్రవేత్త కృషి విజ్ఞాన కేంద్రం, ఏ ఈ ఓ శంకర్, గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గజ్జల చందర్ ఎన్నిక..

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికలు హడాక్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారంనాడు సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించబడ్డాయి. అధ్యక్ష పదవికి జరిగిన పోటీలో గజ్జల చందర్ తన ప్రత్యర్థి పై మెజార్టీతో విజయం సాధించారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా ఎండి సలాముద్దీన్, కోశాధికారిగా సకినాల శంకర్ ఎన్నికయ్యారు. ఈఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సాగగా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గజ్జల చందర్ మాట్లాడుతూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన హడాక్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు మద్దతుగా నిలిచి గెలుపుకు సహకరించిన ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధి, జర్నలిస్టుల సంక్షేమం కోసం అందరినీ కలుపుకొని పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. సభ్యుల సహకారంతో ప్రెస్ క్లబ్‌ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు, హడాక్ కమిటీ ప్రతినిధులు నూతన అధ్యక్షుడికి కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.




# శివగంగేశ్వర మంటపానికి 50,100 విరాళం..



ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

వరంగల్ నగరంలో గల రంగశాయిపేట శివారు జక్కలొద్దీ వద్ద నిర్మిస్తున్న శివగంగేశ్వర మండప నిర్మాణానికి, రంగశాయిపేట స్థానిక పెద్దలు, రిటైర్డ్ టీచర్, దామెర చెరువు స్విమ్మర్స్ అసోసియేషన్ కార్యదర్శి, మునుకుంట్ల.రాములు తన వంతు సహాయంగా 50,100/– రూపాయలు విరాళంగా ఇచ్చి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సిమర్స్ సభ్యులు అందరూ సంతోషంగా మునుకుంట్ల. రాములు గారిని పూలదండ, శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా దామెర చెరువు స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు న్యాయవాది, శేర్ల.అనిల్ కుమార్ మాట్లాడుతూ మన హిందూ పద్ధతులను, సనాతన ధర్మాన్ని కాపాడుకునేందుకు మరియు ప్రజలలో భక్తి భావాన్ని పెంపొందించేందుకు ఈ రోజుల్లో తప్పనిసరిగా దేవాలయాల నిర్మాణం అవసరమని పేర్కొన్నారు..

ఈ విధంగా నిర్మించే దేవాలయాల్లో హిందూ బంధువులు అందరూ ఎవరి శక్తి కొలది వారు సహాయ సహకారాలు అందించు కున్న హిందూ ధర్మం అభివృద్ధి దిశగా పయనిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం కూడా చొరవ తీసుకొని ప్రతి జిల్లా, రాష్ట్రాలలో శిథిలావ స్థలో ఉన్న దేవాలయాలు అభివృద్ధి పరిచినట్లయితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో దామెర చెరువు స్విమ్మర్స్ అసోసియేషన్ అంకతి.రాజేందర్, ఉపాధ్యక్షులు తాడెం.కుమార్, పస్తం. బిక్షపతి, జక్కుల. రాందేవ్ అప్పాల.సత్యనారాణ, మందాటి. రవీందర్, అడ్డగట్ల. జ్ఞానేశ్వర్, కాసర్ల.భాస్కర్, మురికి.రవి, రాజు వెంకన్న, ప్రసంగి ఆవునూరి.రామన్న, కొమురయ్య, మురళి, కోటన్న సతీష్, మండ. కిషన్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లాపూర్ గ్రామంలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం..

## పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



సాయి...ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్


వర్ధన్నపేట నియోజకవర్గం హాసన్ పర్తి మండలం ఎల్లా పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు,కుడా ఛైర్మన్ మరియు హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ఇళ్లను ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో హనుమకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగిలి వెంకట్రామ్ నరసింహ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి నిరుపేదకు సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయ మని పేర్కొన్నారు. లబ్ధిదారుల గృహప్రవేశాల పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యుల కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యక ర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి అడ్లూరి..

కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

గత బీఆర్ ఎస్ ప్రభుత్వ కాలంలో కల్యాణ లక్ష్మి చెక్కులు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల కొరకు లబిద్దారులు కరీంనగర్ వెళ్లే పరిస్థితి ఉండేదని నేడు ప్రజా ప్రభుత్వంలో ధర్మపురి నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లోనే లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో నలుగురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులతో పాటు 91 మంది లబ్ధిదారులకు రూ 31 లక్షల 3వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి లక్ష్మణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కరీంనగర్ లో అందించే వారని ఇది పేద ప్రజలకు భారంగా ఉండేదని మంత్రి అన్నారు.

ప్రజా ప్రభుత్వంలో ధర్మపురి నియోజకవర్గంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులతో పాటు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల సైతం స్థానికంగా అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. మొదటి విడత పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇల్లు పూర్తి కావడానికి వస్తున్నాయని గృహ ప్రవేశాలకు వెళ్లిన సందర్భంలో పేదల ముఖాల్లో ఆనందం కనిపిస్తుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రానున్న



రోజుల్లో మరింత మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు.

**గౌడన్న లకు అండగా నిలుస్తాం..** వెల్గటూర్ మండలం జగదేవ్ పేట గ్రామంలో ఇటీవల దగ్ధమైన ఈత వనాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు. అగ్ని ప్రమాదంతో జరిగిన తీరును, నష్టం వివరాలను స్థానిక గౌడ సంఘం నాయకులు మంత్రికి వివరించారు. నష్టపోయిన గౌడన్నలకు ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయం అందిస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. జగదేవ్ పేట గ్రామంలో బైపాస్ రోడ్డు నిర్మాణం తో పాటు పెద్దమ్మ ఆలయంలో బోరుబావి తవ్వించడంతో పాటు ఎస్సీ కమ్యూనిటీ హాల్ మిగిలిన పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరగా గ్రామస్తులు కోరిన పను లు పూర్తి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

# అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం

కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం గ్రామం రంగధాముపల్లి అంగన్వాడి కేంద్రంలో సర్పంచ్ జేల్లా అఖిల.అనిల్ కుమార్ చిన్నారులకు బుధవారం రోజు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాలలో పోషక విలువల తో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుంది అంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 సం లోపు పిల్లలకు చేర్పించాలని కోరారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలని చిన్నారులకు అంగన్వాడి కేంద్రం అమ్మబడి లాంటిదని అర్హులైన చిన్నారులను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని తల్లులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ స్రవంతి .ఉప



సర్పంచ్ ఎనగందుల శ్రీను.వార్డు మెంబర్.అంగన్వాడి టీచర్లు రమాదేవి , రాజేశ్వరి. ఆయాలు. ఆశ వర్కర్లు.తల్లులు, పిల్లలు,గ్రామ.గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో రాణిస్తూనే పిల్లల అభ్యున్నతికై కృషి చేయాలి..

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్


నిరంతరం విధినిర్వహణలో భాగంగా తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తునే తమ పిల్లల అభ్యున్నతి కృషి చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ప్రతిష్టాత్మకమై ముంబాయి ఐఐటీ కళాశాలలో అడ్మిషన్ సాధించిన ఇన్స్పె క్టర్ కుమార్తెను వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరిం చారు.వరంగల్ పోలీస్ కమిషన రేట్ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పె క్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సతీష్ తనయురాలు యడ్లపల్లి సాత్విక, జెఈఈ మెయిన్స్ పరీక్షలో 99.65 పర్సంటైల్ సాధించగా,ఇటీవల నిర్వ హించిన జె.ఈ.ఈ అడ్వాన్స్ పరీక్షల్లో రాణించి 8808 ర్యాంక్‌తో ముంబాయి ఐఐటీ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం సీటు సాధించడం జరిగింది. దీనితో సాత్వికను వరంగల్ పోలీస్ కమిషనర్ తన చేతుల మీదు గా ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా సిపి సాత్వికతో ముచ్చటిస్తూ రాబోవు రోజుల్లో మరింత కష్టపడాల్సి వుంటుందని. దేశంలోనే అత్యున్నతమైన విద్యా సంస్థలో సీటు సాధించ డం గొప్ప విషయమని, ఇదే రీతిలో కష్టపడి చదివి అనుకు న్న లక్ష్యాలను చేరుకోవాలని, ముఖ్యంగా



నిరంతరం విధుల్లో వుందే పోలీసుల పిల్లలు గత కొద్ది సంవత్సరాలు చదువుల్లో రాణించడం,ఉన్నత ఉద్యోగా లను సాధించడం సంతోషాన్ని కలిగిస్తోందని సిపి తెలియ జేసారు.

# సీతారాంపురంలో వైభవంగా గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం..

## ప్రత్యేక పూజలు నిర్వహించిన కూడా చైర్మన్..డిసిసి అధ్యక్షు లు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

పరకాల మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంపురం గ్రామంలో గత మూడు రోజులుగా అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరుగుతున్న శ్రీలక్ష్మి, భూలక్ష్మి సహిత బొడ్రాయి, పోచమ్మ, దుర్గమ్మ, మైసమ్మ గ్రామ దేవతల మరియు నాగేంద్ర, నవగ్రహ నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఈరోజుతో ముగిసింది. ప్రాణ ప్రతిష్టా కార్యక్రమాల్లో భాగంగా చివరి రోజు జరిగిన ముగింపు వేడుకలకు వరంగల్ కుడా ఛైర్మన్, హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆలయంలో నూతనంగా ప్రతిష్ఠించిన శ్రీలక్ష్మి, భూలక్ష్మి, బొడ్రాయి, పోచమ్మ, దుర్గమ్మ, మైసమ్మ దేవతా మూర్తులతో పాటు నాగేంద్ర, నవగ్రహ విగ్రహాలను దర్శించుకున్నారు.

# విద్యాభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటాను..

## మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం




సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

విద్యా బోధనలో తల్లిదండ్రు లకు నమ్మకం కలిగే ఉపాధ్యా యులు పని చేయాలి. నర్సింగ రావుపల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాలను మోడల్ పాఠశాలగా అభివృద్ధి చేసేం దుకు అన్ని రకాల వసతులు కల్పించే బాధ్యత నాదని మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. ధర్మ సాగర్ మండలం నర్సింగ రావుపల్లి గ్రామంలో 14సంవ త్సరాల క్రితం మూత పడిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పునర్ ప్రారంభోత్సవం మరియు ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భం గా విద్యార్థులతో కలిసి రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి పాఠశాలను పునర్ ప్రారంభిం చారు. అంతకు ముందు నర్సింగ రావుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిర మ్మ ఇండ్లను లబ్ధిదారులతో కలిసి ప్రారంభించారు.

అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 14ఏళ్ల క్రితం మూతపడినమండల ప్రజా పరిషత్ పాఠశాలను తిరిగి ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలో ఎక్కడా కూడా ప్రభుత్వ పాఠశాలలు మూత పడకూడదు అని విద్యా శాఖ అధికాతులతో మాట్లాడి వెంటనే పాఠశాలను ప్రారంభిం చేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని వెల్లడించారు. విద్యా శాఖ అధికారులు, గ్రామ ప్రజల సంకల్పం వల్లనే ఈ రోజు పాఠశాలను ప్రారంభించు కుంటున్నామని తెలిపారు. ప్రాథమిక పాఠశాలతో పాటు ప్రీ ప్రైమరీ పాఠశాలను కూడా ప్రారం భించుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇక ఈ పాఠ శాలలో ప్రీ ప్రైమరీ నుండి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలోనే బోధన ఉంటుందని తెలిపారు.

నర్సింగరావుపల్లి ప్రాథమిక పాఠశాలలో అన్ని వసతులకు కల్పించే బాధ్యత నాదని మీ పిల్లలు 5వ తరగతి వరకు బయటకు వెళ్లకుండా ఈ పాఠశాలకు పంపించే బాధ్యత మీదని సూచించారు. ఉపాధ్యా యులు పాఠశాలను ఇళ్లుగా భావించాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు బోధన పట్ల నమ్మకం కలిగే విధంగా ఉపాధ్యాయుల పనితీరు ఉండలాని అన్నారు. ఈ పాఠశాలను ఒక మోడల్ పాఠశాలగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తానని, విద్యార్థులకు ఆట వస్తువులను సైతం అందిస్తా నని హామీ ఇచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో వసతులు లేక, ఉపాధ్యా యులు లేక ఒక్క పాఠశాల మూత పడడానికి వీలు లేదని స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇల్లుస్లాబ్ పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి లోని ఏడో వార్డులో సోరూపాకా ఊర్మిళ వారి నూతనంగా ఇందిరమ్మ ఇల్లుస్లాబ్ పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంత ఇంటి కల నెరవేర్చాలని ఉద్దేశంతో ఎక్కడలేని విధంగా మన తెలంగాణలో ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఐదు లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఇంతవరకు ఏ ప్రభుత్వము చేయలేదని కాంగ్రెస్ పార్టీ పేదలకు సొంతింటి కల నెరవేర్చాలని ఉద్దేశంతో ఈ పథకము ఏర్పాటు చేసినట్టు ఇండ్లు లేక సొంత స్థలం ఉన్నవారు దీనిని ఇందిరమ్మ ఇల్లు ద్వారా ఐదు లక్షల లబ్ధి పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నునుగొండ నరేష్ ధర్మపురి వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్చార్జి జాకీర్ స్వరూపాక ఊర్మిళ రాజయ్య కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# బాలసముద్రంలో కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు..

ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

30వ డివిజన్ పరిధిలోని బాలసముద్రం కి చెందిన వివిధ రాజకీయ పార్టీలకు చెందిన సుమారు 100 మంది నాయకు లు, కార్యకర్తలు మరియు యువకులు బుధవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కొత్తగా చేరిన వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా పార్టీ సిద్ధాంతాలు, ప్రజా ప్రభుత్వ లక్ష్యాలు,అభివృద్ధి కార్యక్ర మాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం మరియు ప్రాంతీయ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో విశ్వాసం పెరగడంతోనే పెద్ద ఎత్తున పార్టీ చేరికలు జరుగుతున్నాయని పేర్కొ న్నారు.బాలసముద్రం ప్రాంత అభివృద్ధి, కాలనీల్లో మౌలిక వసతుల కల్పన,ప్రజా సమ స్యల పరిష్కారంలో ప్రతి ఒక్కరూ



భాగస్వాములు కావాలని ఆయన పిలుపు నిచ్చారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ,ప్రజలకు అందు బాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పని చేయాలని కొత్తగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్త లకు సూచించారు.కాంగ్రెస్ పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషిం చాలని ఎమ్మెల్యే ఆకాంక్షిం చారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికి చేరేలా సమష్టిగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.

# ఏఐ, డిజిటల్ లెర్నింగ్‌పై విద్యార్థులకు శిక్షణ..

(ప్రత్యక్ష సాక్షి, భూపాలపల్లి)

డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్న-అక్క మెంటార్‌షిప్ కార్యక్రమంలో భాగంగా "టీచింగ్ ఇంటర్న్‌షిప్ ఆన్ ఏఐ & డిజిటల్ లెర్నింగ్" అంశంపై రెండు రోజుల మెంటార్స్ విద్యార్థుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేడు అన్ని రంగాల్లో ఏఐ, డిజిటల్ లెర్నింగ్ అత్యవసరమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని పాఠశాల విద్యార్థులకు బోధించడంతో పాటు, భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాల కోసం కూడా వినియోగించుకోవాలని సూచించారు. ఈ శిక్షణ పొందిన నోడల్ ఆఫీసర్లు ఐదో సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులకు ఈ నెల 20 నుంచి 25వ తేదీ వరకు మరోసారి శిక్షణ అందజేస్తారు. అనంతరం జూలై 1 నుంచి 15వ తేదీ వరకు వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో నాలుగో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు వారు నేర్చుకున్న ఏఐ అంశాలను బోధిస్తారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. శాంతకుమార్, రిసోర్స్ పర్సన్ జి. కళ్యాణి, తొర్రూరు డిగ్రీ కళాశాల నోడల్ ఆఫీసర్లు వై. రవీంద్రారెడ్డి, ఆర్. సునీల్ కుమార్, ఎస్. శ్రీనివాస్, మహబూబాబాద్ డిగ్రీ కళాశాల నోడల్ ఆఫీసర్లు వి. సాంబశివరావు, ఎం. సుమన్, ఎస్‌కే. ఖాసిం, అధ్యాపకులు, రెండు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com